# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



రిపోర్టర్లు కావలెను

ప్రజా గొంతుక ఛానెల్ లో రెండు తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గాలకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉండి సమస్యల పక్షాన నిలబడే వారికి ప్రాధాన్యత

ప్రజా గొంతుక CONTACT 9948686969 9676333440



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక: 548 (కంప్లిమెంటరీ కాపీ) పేజీలు :సోమవారం19 మే 2025 DIGITAL EDITION


## భారత రాజ్యాంగమే సుప్రీం..



ప్రజా గొంతుక డెస్క్ న్యాయ, కార్యనిర్వాహక వ్యవస్థల కంటే భారత రాజ్యాంగమే సర్వోన్నతమైనదని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ఉద్ఘాటించారుమూలస్తంభాలుగా ఉన్న ఈ వ్యవస్థలన్నీ కలిసి పని చేయాలని అన్నారు. 52వ సీజేఐగా బాధ్యతలు చేపట్టిన ఆయన.. మహారాష్ట్ర, గోవా బార్‌కౌన్సిల్ ఏర్పాటు చేసిన సత్కార కార్యక్రమంలో మాట్లాడారు. భారత్ పురోగతి సాధించడమే కాకుండా ఆర్థిక, సామాజిక రంగాల్లోనూ అభివృద్ధి చెందడం సంతోషంగా ఉందన్నారు.న్యాయ, కార్యనిర్వాహక వ్యవస్థ, పార్లమెంటు కంటే భారత రాజ్యాంగమే సర్వోన్నతమైనది. మూలస్తంభాలుగా ఉన్న ఈ మూడు విభాగాలు రాజ్యాంగం ప్రకారం కలిసి పని చేయాలి. ఇందులోని అన్ని వ్యవస్థలు సహకారం అందించుకుంటూ పరస్పరం గౌరవించుకోవాలి. రాజ్యాంగ మౌలిక స్వరూపం పటిష్ఠంగా ఉంది" భారత ప్రధాన న్యాయమూర్తి పేర్కొన్నారు.

## మందు బాబులకు బిగ్ షాక్..

ప్రజా గొంతుక డెస్క్ మందుబాబులకు బిగ్ షాక్ ఇచ్చింది. మద్యం ధరలను ప్రభుత్వం భారీగా పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. మద్యం ధరలను పెంచుతున్నట్లు ఎక్సైజ్ శాఖ లిక్కర్ దుకాణాలకు సర్క్యులర్ జారీ చేసింది.ఫుల్ బాటిల్ పై రూ.40 మేర ధర పెంచుతున్నట్లు ఎక్సైజ్ శాఖ ఉత్తర్వుల్లో పేర్కొంది. క్వార్టర్ మద్యం బాటిల్‌పై రూ.10 మేర ధర పెరగగా.. హాఫ్ బాటిల్‌పై రూ.20 మేర ధర పెరిగింది. కాగా.. తెలంగాణ సర్కార్ ఇటీవలే బీర్ల ధరలు పెంచిన విషయం తెలిసిందే.. ఇప్పుడు తాజాగా.. లిక్కర్ ధరలను కూడా పెంచుతూ నిర్ణయం తీసుకుంది. అయితే, కొన్ని బ్రాండ్లపై మాత్రమే ప్రభుత్వం ధరలు పెంచినట్లు తెలుస్తోంది.. పెరిగిన ధరలు అందుబాటులోకి వస్తాయని అధికారులు తెలిపారు.



## భారత్‌తో పెట్టుకోవద్దు..

### పాకిస్తాన్‌కు ఐ ఎం ఎఫ్ బిగ్ షాక్..
### నిధుల మంజూరుకు 11 షరతులు..




ప్రజా గొంతుక డెస్క్ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్ కు ఐ ఎం ఎఫ్ బిగ్ షాక్ ఇచ్చింది. ఇప్పటికే భారత్ చేతిలో కోలుకోలేని దెబ్బ తిన్న పాక్ కు అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ ఝలక్ ఇచ్చింది.భారత్ చేతిలో చావుదెబ్బ తిన్న పాక్ కు.. ఐఎంఎఫ్ పెట్టిన కండీషన్స్ తో మరో బిగ్ షాక్ తగిలినట్టైంది. ఆర్థిక సాయం అందుతుందని పాక్ ఆనందించేలోపే ఐఎంఎఫ్ పాక్ ఆశలపై నీళ్లు చల్లింది. తాము పెట్టిన కండీషన్లకు ఓకే చెప్పాలింది. పాక్ ఆర్థిక సంస్కరణ, పరిపాలన విభాగాల్లో షరతులు విధించింది. భారత్ తో ఇంకా ఉద్రిక్తతలు పెంచుకోవడం వల్ల పాక్ కే ఎక్కువ సమస్యలు వస్తాయని హెచ్చరించింది.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన బండారు దత్తాత్రేయ

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ కలిశారు.ఆదివారం జూబ్లీహిల్స్ నివాసంలో సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, కూతురు బండారు విజయలక్ష్మి తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్ లో జరిగే తన ఆటోబయోగ్రఫీ తెలుగు వెర్షన్ "ప్రజల కథే నా ఆత్మ కథ" పుస్తకావిష్కరణకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని దత్తాత్రేయ ఆహ్వానించారు.




## దేశవ్యాప్తంగా ప్రజల జేజేలు




ప్రజా గొంతుక డెస్క్ భారత సైన్యానికి దేశవ్యాప్తంగా ప్రజలు జేజేలు పలుకుతున్నారని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్ పేర్కొన్నారు.పహల్గాంలో జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ ద్వారా ప్రపంచ వ్యాప్తంగా తన సత్తాను నిరూపించుకుందన్నారు. ఉగ్రవాద మూలాలు లేకుండా చేయాలన్నదే భారత ప్రభుత్వ సంకల్పం అన్నారు. పాకిస్తాన్ ఏయిర్‌బేస్‌లపై దాడులు చేయడంతో మూడు రోజుల్లోనే కాళ్ల బేరానికి వచ్చిందన్నారు. ఎన్డీయే అధికారంలోకి వచ్చినప్పటి నుండి రక్షణ రంగానికి నిధుల కేటాయింపు పెంచుతు వస్తుందన్నారు

## శ్రీవారి దర్శనానికి 16 గంటలు



ప్రజా గొంతుక డెస్క్ తిరుమలలో భక్తుల రద్దీ పెరిగింది. క్యూకాంప్లెక్స్‌లోని అన్ని కంపార్ట్‌మెంట్లు నిండాయి. క్యూలైన్ కృష్ణ తేజ అతిథి గృహం వద్దకు చేరుకుంది.శుక్రవారం అర్ధరాత్రి వరకు 70,970 మంది స్వామిని దర్శించుకున్నారు. 33,871 మంది తలనీలాలు సమర్పించారు. స్వామివారికి కానుకల రూపంలో హుండీలో రూ.2.56 కోట్లు సమర్పించారు. టైంస్లాట్ టిక్కెట్లు కలిగిన భక్తులకు సకాలంలోనే దర్శనమవుతోంది.దర్శన టిక్కెట్లు లేని వారికి 16 గంటలు పడుతోంది. ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లు కలిగిన భక్తులకు 3 గంటల్లో దర్శనం లభిస్తోంది.

# వడదెబ్బతో గ్రామపంచాయతీ కార్మికుడు మృతి...

ప్రగడ సానుభూతి తెలిపిన బిఆర్ఎస్ నాయకులు కేసర సంకీర్త్ రెడ్డి..
తిరుమలాయపాలెం ప్రజా గొంతుక న్యూస్



వడదెబ్బ తగిలి గ్రామపంచాయతీ కార్మికుడు మృతి చెందిన సంఘటనమండల పరిధిలో హస్నాబాద్ లో చోటు చేసుకుంది స్థానికులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి హస్నాబాద్ గ్రామానికి. చెందినా మాగి జాలయ్య ( 58). అనే వ్యక్తి గ్రామపంచాయతీ లో పరిశు ద్య కార్మికుడిగా పనిచేస్తున్నాడు. శనివారం గ్రామపంచాయతీ సంబంధించిన పనిలో నిమగ్నమై తిరిగి మధ్యాహ్నం సమయంలో భోజనానికి స్వగృహానికి వెళుతున్న సమయంలో ఎండ తీవ్రత కి తట్టుకోలేక సొమ్మసిల్లిమార్గ మధ్యలో చెట్టు కింద కూర్చున్నాడు.ఆయననీ గమనించిన స్థానికులు వారి కుటుంబ సభ్యులకు తెలిపారు. హుటా హుటీనా కుటుంబ సభ్యులు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తున్న సమయంలో. మార్గమధ్యంలో. తుది శ్వాస విడిచాడు.అని వారి కుటుంబ సభ్యులు తెలిపారు . శవపరీక్ష నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడికి భార్య ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నరు,ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు కీసర సంకీర్త రెడ్డి స్పందించారు గ్రామ పంచాయతీ కార్మికుడు మృతి చెందడం బాధాకరమని, మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు,కుటుంబానికి ప్రగడ సానుభూతి తెలిపారు.

# జ్యూస్ పాయింట్ లో భయంకర విషపదార్థాలతో జ్యూస్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ వరంగల్ జిల్లా



ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో నగరవాసులు ఫ్రూట్ జ్యూస్ లు తాగుతున్నారా తస్మాత్ జాగ్రత్త.నగరంలో పలు జ్యూస్ సెంటర్లలో వెలుగు చూసిన దారుణాలు.కుళ్ళిన పళ్ళతో పళ్ళ రసాలను తయారు చేస్తున్న కొంతమంది జ్యూస్ పాయింట్ వ్యాపారు.టాస్ఫోర్స్ దాడుల్లో భయంకర విషపదార్థాలతో జ్యూస్ తయారీ చేస్తున్న హనుమకొండ నగరంలోని బరిష్ట జ్యూస్ పాయింట్ తో పాటు కొన్ని జ్యూస్ పాయింట్స్ లను గుర్తించిన ఫుడ్ సేఫ్టీ, టాస్క్ ఫోర్స్ అధికారులు.విష రసాయనాలతో పళ్ళు కుళ్ళిపోకుండా నిల్వ ఉంచడమే కాకుండా, పళ్ళ రసాలు రంగు మారకుండా రుచిని తలపించేందుకు విష రసాయనాలను వాడుతున్నట్లు గుర్తించిన ఫుడ్ సేఫ్టీ అధికారులు. జ్యూస్ పాయింట్ లో వెలుగు చూసిన దారుణాలు.19 రకాల సుమారు 21,420 రూపాయల విలువ గల ఫ్రూట్ జ్యూస్ ఉత్పత్తులను స్వాధీన పరుచుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు.నాణ్యత పరిశుభ్రత ప్రమాణాలు పాటించకుండా ప్రజల ఆరోగ్యాలతో చలగాటమాడుతున్న వ్యాపారుల పట్ల కఠినంగా వ్యవహరించాలని సదరు వ్యాపారులపై కేసులు సైతం నమోదు చేయాలని ఆదేశాలుగా జారీచేసిన వరంగల్ సిపి సన్ ప్రీత్ సింగ్..

# జయదర్శినిలో మంచినీటి సరఫరాను ప్రారంభించిన ఎమ్మెల్యే

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



కొంపల్లి మున్సిపాలిటీ పరిధి “జయ దర్శిని ఎంక్లేవ్” నందు నూతనంగా ఏర్పాటుచేసిన మంచి నీటి సరఫరాను ఆదివారం బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా వెలుస్తున్న కాలనీలలో మౌలిక వసతుల కలువనకు కృషి చేస్తున్నామని ఇందులో భాగంగా జయదర్శిని ఎంక్లెవ్ నందు నెలకొన్న నీటి ఎద్దడి సమస్యను పరిష్కరించమన్నారు. రానున్న రోజుల్లో కూడా కాలనీలో మిగిలిపోయి ఉన్న అన్నీ సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించి అభివృద్ధి పరుస్తామన్నారు. 2023 సంవత్సరం జరిగిన ఎన్నికల ప్రచారాన్ని తాను మొదలుపెట్టింది ఇక్కడినుండేనని మీ అందరూ నన్ను నిన్ను మనసుతో ఆశీర్వదించి మెజార్టీతో గెలిపించినందుకు కుత్బుల్లాపూర్ ప్రజానీకానికి ఎప్పుడూ రుణపడి ఉంటానన్నారు.అనంతరం వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ.....జయదర్శిని ఎంక్లేవ్ నందు మంచి నీటి కటకట సమస్య తీవ్రంగా ఉండేదని ఎమ్మెల్యే చొరవతో సమస్య పరిష్కారమైందని, మంచినీటి సమస్యను పరిష్కరింపచేసిన ఎమ్మెల్యే కు మా వెల్ఫేర్ అసోసియేషన్ తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నా మన్నారు.ఈ కార్యక్రమంలో కొంపల్లి మాజీ మున్సిపల్ ఛైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, నాయకులు చింతల దేవేందర్ యాదవ్, వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కొండల్ రావు, వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మహేందర్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ చిన్నా రెడ్డి, కోశాధికారి కృష్ణ కిషోర్ , కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# భౌతిక కాయానికి నివాళులర్పించిన దుగ్గొండి మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి

దుగ్గొండి మండలం లక్ష్మీపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కన్నం చిరంజీవి తల్లి నరసమ్మ అనారోగ్యంతో మరణించారు. వారి కుటుంబాన్ని పరామర్శించి భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించిన దుగ్గొండి మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నూరు కిరణ్ రెడ్డి గారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పొదిల నరేష్, నాచినపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నగరబోయిన చిన్న నరసయ్య, కాంగ్రెస్ నాయకులు కొలుగూరి కరుణాకర్, లక్ష్మీపురం గ్రామ కాంగ్రెస్ నాయకులు తొగరు విద్యాసాగర్, గొట్టిముక్కల భాస్కర్ రెడ్డి ,కీసరి మణి , గునిశెట్టి సంపత్, తొగరు స్వామి, మహేష్, స్వామి, కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.



# బోరును మరమ్మత్తు చేయించాలనీ కోరుతూ ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేసిన నరసింగాపురం మహిళలు

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట

నర్సంపేట మండలం ఇటకాలపల్లి గ్రామపంచాయతీ శివారులోని నరసింగాపురం గ్రామంలో మహిళలు బిందెలతో నిరసన తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొని ఈ క్రింది విధంగా మాట్లాడడం జరిగింది.గత సంవత్సరం మే నెలలో %ఎంట% నిధుల కింద మంజూరైన బోరు నర్సింగపుర%శీ% గ్రామంలో వేయడం జరిగిందన్నారు. బోరు కేసింగ్ సరిగా వేయకపోవడంతో 3 నెలలకే కూలిపోయింది అన్నారు.గత నెల రోజులుగా నర్సింగాపురం గ్రామంలో కులాయి నీళ్లు సరిగా రాకపోవడంతో బోరు రిపేరు కావడంతో గ్రామస్తులు, మహిళలు ఇబ్బంది పడుతున్నారన్నారు . ప్రభుత్వ అధికారులు ఇప్పటికైనా స్పందించి బోరు మరమత్తు చేయించాలని అలాగే మిషన్ భగీరథ నీళ్లు సప్లై సరిగా లేకపోవడంతో నీళ్లు రాక ఇబ్బంది జరుగుతుందన్నారు. ఇప్పటికైనాను ప్రభుత్వా అధికారులు స్పందించి నీళ్లు సక్రంగా వచ్చేటట్టు చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఈర్ల పద్మ, లింగ దారి లావణ్య ,భూసాని రాజమణి, గొర్రె విమల ,గొర్రె రమనీల ,బుస రాజక్క, భూసాని విజయ ,అరుణ గొర్రె లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# లింగమయ్య జాతరకు బిజెపి నాయకుల ప్రత్యేక పూజలు

లింగమయ్య జాతరకు పోటెత్తిన భక్తులుకన్నుల పండుగగా శ్రీశ్రీశ్రీ లింగస్వామి కళ్యాణ మహోత్సవం...పాల్గొన్న బిజెపి పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు. ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ గ్రామంలోని ప్రసిద్ధిగాంచిన లింగమయ్య స్వామి ఆలయంలో ఈరోజు శ్రీశ్రీశ్రీ లింగస్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ , కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణ రెడ్డి, ఆర్మూర్ శాసనసభ్యులు పైడి రాకేష్ రెడ్డి, శాసనమండలి సభ్యులు ఏవీఎన్ రెడ్డి అంజి రెడ్డి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి సతీమణి గంగాపురం కావ్య కిషన్ రెడ్డి, రంగారెడ్డి రూరల్ జిల్లా బిజెపి అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ ,రంగారెడ్డి అర్బన్ జిల్లా బిజెపి అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డిలి , హాజరై బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములులి తో కలిసి లింగస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులందరూ కలిసి హాజరైన ప్రముఖులందరికీ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, కార్పొరేషన్ అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# తిరంగా ర్యాలీని విజయవంతం చేద్దాం.. ధరావత్ రాజు నాయక్

ప్రజా గొంతుక న్యూస్ నర్మెట//

భారతీయ జనతా పార్టీ నర్మెట మండల అధ్యక్షులు దరావత్ రాజు నాయక్ ఆధ్వర్యంలో స్థానిక వినాయక గార్డెన్లో ముఖ్య నాయకుల సమావేశంలో . మాట్లాడుతూ....భారత పరక్రమానికి ప్రతిక ఆపరేషన్ సింధుర్వీర విజయాన్ని స్మరించుకుంటూ మన సైనికుల వీరత్వాన్ని త్యాగాన్ని మనన చేసుకుంటూ రేపు జనగామ పట్టణంలో సోమవారం సాయంత్రం మూడు గంటలకు రైల్వే స్టేషన్ నుండి బస్టాండ్ అంబేద్కర్ స్టాచ్ వరకు త్రివర్ణ శక్తిని చాటుతూ తిరంగా ర్యాలీ నిర్వహించడం జరుగుతుందనిఈ కార్యక్రమానికి మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్నారు కావున పార్టీలకు అతీతంగా దేశం కోసం మరియు మన సైనికుల వీరత్వాన్ని త్యాగాన్ని గుర్తు చేస్తూ జరిగే ఈ కార్యక్రమంలో ప్రతి భారతీయ పౌరుడు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి రాజబోయిన శ్రీనివాస్ బిజెపి మండల ఉపాధ్యక్షులు చెవుల రాజు రాజబోయిన జహంగీర్ మండల కార్యదర్శి మెతుకు సిద్దులు బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు కపిల్ బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి రంజిత్ వివిధ గ్రామాల భూత్ అధ్యక్షులు నారాయణరెడ్డి సుధాకర్ సురేష్, జగపతి ,మరియు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# పుస్తె మట్టెలు అందజేసిన పబ్బ మహేష్ గుప్తా అందజేత.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,మే 18:



మెదక్ జిల్లా.శివంపేట మండలం,ఉసిరిక పల్లి తౌర్య (లాలు తండా) లో జరుపుల పంతు, చిన్న పద్మ,దంపతుల వారి కూతురు వివాహానికి ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త వారి సొంత నిధుల నుండి పుస్తె మెట్టెలు ఆ కుటుంబానికి అందజేశారు.అడగ్గానే నేనున్నానంటూ వెంటనే స్పందించి పుస్తె మెట్టెలు అందజేసిన పబ్బ మహేష్ గుప్త కు జరుపుల పంతు దంపతుల వారి కుటుంబం తరపున వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ సినియర్ నాయకులు కృష్ణారావు జరుపుల భాస్కర్ , జరుపుల శ్రీనివాస్, పత్లోత్ విజేష్, కిషన్, రవి, విట్టల్, కేతావత్ సంతోష్, మరియు తండా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆడపడుచు వివాహానికి ఆర్థిక సాయం.

అందజేసిన తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త.లి.
శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, మే 18:



మెదక్ జిల్లా.శివంపేట మండలం,దొంతి గ్రామంలో బేగంపేట్ బాలయ్య మల్లమ్మ కూతురు వివాహానికి ప్రజా నాయకుడు, ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త వారి సొంత నిధుల నుండి 5,000 వేల రూపాయలు ఆర్థిక సాయం ఆ కుటుంబానికి అందజేశారు.బాలయ్య కుటుంబ సభ్యులు మహేష్ గుప్త కి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ లక్ష్మి కుమార్ మాజీ ఉప సర్పంచ్ సత్యనారాయణ, సీనియర్ నాయకులు నిరుడి బాబు, జెసిబి పిట్ల సత్యనారాయణ,సాకలి దశరథ నల్ల రాములు కోదాస్ స్వామి, గౌస్ పాషా,జగని చంద్రం,కంచుగారి శ్యామ్,కోదాస్ మహేందర్,ముద్దుల బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎస్ఐ రమేష్ కు ఘనంగా సన్మానం

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):




వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల నూతన ఎస్ఐ గా బాధ్యతలు స్వీకరించిన రమేష్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన పిఎస్ హెచ్ఎంఎ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు తుప్పలి ఆనంద్ కుమార్,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు నాగని వెంకట్రాములు, మండల దళిత యువశక్తి యువజన సంఘం కోశాధికారి శివ్వని చుక్కయ్య, దళిత యువశక్తి యువజన సంఘం మాజీ అధ్యక్షులు జెట్టిగళ్ల వెంకట్, పంచాయితీ కార్యదర్శి రవికుమార్, జిల్లా స్వేరో ఉపాధ్యక్షులు సాల్విడ్ వెంకట్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి సమావేశం.

కార్యకర్తలకు నాయకులకు పిలుపునిచ్చిన చింతల వెంకటరామిరెడ్డి.
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, మే 18:



మెదక్ జిల్లా శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడు, నూతన గ్రామ శాఖ అధ్యక్షుని ఎన్నిక నియామకం కొరకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆసక్తి ఉన్నవారు రేపు మధ్యాహ్నము 12 -00 గంటలకు గోమారంలోని యుద్ధం రెడ్డి జీవైఆర్ ఫంక్షన్హాల్ లో ఎన్నికల పరిశీలకులు మెట్టు సాయికుమార్ ఉట్ల వరప్రసాద్ గార్లకు ఆశావాహులు దరఖాస్తు చేసుకోగలరని మనవి.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి రాజి రెడ్డి , డీసీసీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ , గ్రంధాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి పాల్గొనున్నారు. మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చిన పిఎసిఎస్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖ సంఘ సేవకులు చింతల వెంకటరామిరెడ్డి కోరడం జరిగింది.

# ప్రముఖులకు గురు పీఠంఆహ్వానపత్రిక అందజేత.

శ్రీ గురు పీఠం ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ జిన్నారం పెద్దగౌని శివకుమార్ గౌడ్.
శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,మే 18:






మెదక్ జిల్లా. శివంపేట మండలం గూడూరు గ్రామంలో సర్వంగ సుందరంగా నిర్మితమైన శ్రీ గురు పీఠం ప్రారంభ మహోత్సవానికి వారు ప్రముఖులకు ఆలయ ఫౌండర్ చైర్మన్ జిన్నారం పెద్దగౌని శివకుమార్ పలువురు ప్రముఖులకు శ్రీ గురు పీఠం మహోత్సవ ఆహ్వాన పత్రికలను ఆదివారం రోజున అందజేయడం జరిగింది. గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి వంటేరు ప్రతాపరెడ్డి కి, మరియు కుత్బుల్లాపూర్ డిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే వివేకానంద కు, ప్రముఖ వ్యాపారవేత్త కల్లూరి హనుమంతరావు కి, మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి కి జూన్ 3, 4,5 తేదీలలో జరిగే ఆలయ ప్రారంభోత్సవానికి రావలసిందిగా ఆహ్వాన పత్రికలను అందజేయడం జరిగింది. ప్రారంభోత్సవానికి విచ్చేసి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని వారిని కోరడం జరిగింది.

# నూతన వధూవరులను ఆశీర్వదించినచందుపట్ల కీర్తి రెడ్డి


ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట మే 18 :



హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రానికి చెందిన సుప్రియ వెడ్స్ క్రాంతి కుమార్ గౌడ్ ల వివాహ మహోత్సవానికి బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తి రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శు భాకాంక్షలు తెలిపారు వారి వెంట రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చదువు రామచంద్రారెడ్డి మండల అధ్యక్షులు నరహరి శెట్టి రామకృష్ణ జిల్లా కౌన్సిలింగ్ నెంబర్ కానుగుల నాగరాజు సోషల్ మీడియా కన్వీనర్ ఎర్ర రాకేష్ రెడ్డి బూత్ అధ్యక్షులు సుధాకర్, మేకల సుమన్, కోమటి రాజశేఖర్, బిల్లా రాజ్ కుమార్, దేశెట్టి సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరమైన కూడళ్లలో వెలుగులు

ప్రజా గొంతుక న్యూస్ మే 18 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



సింగరేణి కాలరీస్ కొత్తగూడెం ఏరియా పరిధిలోని రెండు ప్రమాదకరమైన కూడళ్లలో వెలుగులు నింపింది. విజయవాడ నుంచి భద్రాచలం వెళ్లే ప్రధాన రహదారిపై ఉన్న పాలిటెక్నిక్ కళాశాల సమీపంలోని బ్రిడ్జి వద్ద మరియు గవర్నమెంట్ ఐటీఐ భద్రాద్రి కూడలి వద్ద సరైన వీధిలైట్లు లేకపోవడంతో రాత్రి వేళల్లో వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ రెండు ప్రాంతాలు తరచూ ప్రమాదాలకు గురవుతుండటంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు.ఈ విషయాన్ని గుర్తించిన సింగరేణి కాలరీస్ అధికారులు వెంటనే స్పందించారు. ప్రజల భద్రతకు పెద్దపీట వేస్తూ, మానవతా దృక్పథంతో ఆ రెండు కూడళ్లలో ప్రత్యేకంగా టవర్లను ఏర్పాటు చేసి, వాటికి ఆధునిక వీధిలైట్లను అమర్చారు. సింగరేణి వారి చొరవతో ఆ ప్రాంతాలు ఇప్పుడు ప్రకాశవంతంగా మారాయి. రాత్రి వేళల్లో స్పష్టమైన వెలుతురు ఉండటంతో ప్రయాణాలు సురక్షితంగా మారాయని వాహనదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.ప్రజలకు ఎంతో ఉపయోగకరమైన ఈ పనిని చేపట్టినందుకు సింగరేణి కాలరీస్ కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలెం రాజు, ఆయనకు సహకారం అందించిన ఎస్.ఓ.టు జి.ఎం. కోటిరెడ్డి మరియు ఏరియా వర్క్ షాప్ డిజియం శ్రీకాంత్ లను స్థానిక ప్రజలు హృదయపూర్వకంగా అభినందిస్తున్నారు. సింగరేణి యాజమాన్యం ప్రజల కష్టాలను అర్థ చేసుకొని, తక్షణమే స్పందించి వారికి సహాయం చేసేందుకు ముందుండటం అభినందనీయమని పలువురు కొనియాడుతున్నారు. ఈ చర్య సింగరేణి కాలరీస్ కు ప్రజలతో ఉన్న అనుబంధాన్ని మరింత బలపరుస్తుందని చెప్పవచ్చు.

# సూరన్ గుట్ట ఎల్లమ్మ రోడ్డుకు మోక్షం చర్యలు చేపట్టిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని సర్దార్‌నగర్ నుండి రావిర్యాల వరకు వెళ్లే మార్గంలో ఉన్న సూరన్ గుట్ట ఎల్లమ్మ ఆలయ రోడ్డుకు మోక్షం లభించనుంది. ఈ రోడ్డుపై రోజూ 10,000 నుండి 15,000 వరకు భక్తులు సూర్యగిరి ఎల్లమ్మను దర్శించుకునేందుకు వస్తుండటంతో, ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్న పరిస్థితి నెలకొంది.గత ప్రభుత్వ హయాంలో రెండు కోట్ల రూపాయలతో స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయగా, రోడ్డు అభివృద్ధికి నాలుగు కోట్ల నిధులు మంజూరయ్యాయి. అయితే ప్రస్తుత ప్రభుత్వం ఆ నిధులను నిలిపివేసిందని బిమాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి బి ఆవేదన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో మున్సిపల్ అధికారులతో ఆమె, రోడ్డు అభివృద్ధికి తగిన ప్రతిపాదనలు సిద్ధం చేసి వెంటనే పనులు ప్రారంభించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. భక్తులకు భద్రత, రవాణా సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో తుక్కుగూడ మున్సిపాలిటీ అధ్యక్షులు లక్ష్మయ్య ముదిరాజ్, సామ్యూల్ రాజ్, మరియు తదితరులు పాల్గొన్నారు.




# వడ్డెర కులస్తులనుఎస్టీజాబితాలో చేర్చాలి

వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి చట్టసభల్లో తగిన ప్రాధాన్యత ఇవ్వాలి
-తెలంగాణ వడ్డెర మేలుకొలుపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆలకుంట్ల బాలకృష్ణ ప్రజా గొంతుక న్యూస్,(మే18) సూర్యాపేట :




వడ్డెర కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చాలని తెలంగాణ వడ్డెర మేలుకొలుపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆలకుంట్ల బాలకృష్ణ డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ట్రిబుల్ ఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన తెలంగాణ వడ్డెర మేలుకొలుపు సంఘం వ్యవస్థాపక సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.వడ్డెర కులస్తులను కేవలం ఓటర్ల గానే చూస్తున్నారని తమకు కూడా చట్టసభల్లో తగిన ప్రాధాన్యత ఇచ్చి అన్ని రంగాలలో ఆర్థికంగా, రాజకీయంగా ఎదిగేలా ప్రోత్సాహాన్ని అందించాలని అన్నారు.విద్యా ఉద్యోగ అవకాశాలలో తగిన ప్రాధాన్యత కల్పించాలన్నారు. ఎస్టీ కుల జాబితాలో ఉన్న తమను బిసి-ఏ లో చేర్చారని చెప్పారు.అన్ని రంగాలలో వెనుకబడిన తమను తిరిగి ఎస్టి కుల జాబితాలో చేర్చాలని కోరారు.ఎంతో కష్టజీవులమైన తమకు ప్రభుత్వ కాంట్రాక్ట్ పనుల్లో తగిన ప్రాధాన్యత ఇచ్చి ఆదుకోవాలని అన్నారు.ఆధునిక యంత్రాల రాకతో తమ జీవన స్థితిగతులపై ప్రభావం పడిందని అన్నారు.గుట్టలు, క్వారీలలో పని చేసే వడ్డెర కులస్తులు ఏదైనా ప్రమాదానికి గురైతే ఉచిత వైద్యం అందించాలని, ప్రమాదవశాత్తు మరణిస్తే రూ 10 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని కోరారు. వడ్డెర కులస్తులందరూ ఏకమై తమ హక్కుల సాధనకై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయి నుండి సంఘాన్ని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.ఈ సమావేశంలో సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రూపని రాజా, ఉపాధ్యక్షులు ఓర్సు రాజు, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఓర్సు అంజయ్య, వడ్డెర సేవాసమితి జాతీయ అధ్యక్షులు చల్లా పుల్లారావు, ఆంధ్రప్రదేశ్ వడ్డెర కార్మిక సంఘ రాష్ట్ర అధ్యక్షులు బండారు బ్రహ్మయ్య, రాష్ట్ర కమిటీ సలహాదారు ఆలకుంట్ల ఉపేందర్, రాష్ట్ర కోశాధికారి గోగుల మహేష్, సోషల్ మీడియా ఇంచార్జ్ శివరాత్రి గోపి, రాష్ట్ర యూత్ అధ్యక్షులు వరికుప్పల నవీన్, ఉపాధ్యక్షులు కొడదల గోపి, నాయకులు కొడదల మధు, తమ్మిశెట్టి రాజేష్,కుంచం విజయ్ కుమార్, కొడదల రాజు, గొలుసుల మహేష్, కుంచం ఉప్పలయ్య, రూపని వీరబాబు తదితరులు పాల్గొన్నారు.



## మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి లింగమయ్య గుట్టలో ప్రత్యేక పూజలు నిర్వహించారు

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నాదర్గుల్ ఉన్న లింగమయ్య గుట్టలో ఆ స్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు బిమాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి బి ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.స్వామివారి దర్శనంతో పాటు ఆలయ ప్రాంగణ అభివృద్ధిపై ఆమె ప్రత్యేకంగా ఆసక్తి చూపారు. భక్తుల సౌకర్యార్థం ఆలయానికి మరింత మౌలిక వసతులు కల్పించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఆలయ అభివృద్ధి కి కృషి చేస్తానని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, “భక్తుల విశ్వాసానికి ప్రతీకగా ఉన్న లింగమయ్య గుట్ట లో పరమేశ్వరుడు కొలువై ఉన్నాడు అని చెప్పారు. అనంతరం పూజలు పూర్తయిన అనంతరం ఆమె స్థానికులతో మాట్లాడారు, సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

గండీడ్ మే 18 ప్రజా గొంతుక న్యూస్



మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం లింగాయపల్లి గ్రామంలో స్థానిక నాయకులతో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి .ఈ సందర్భంగా పరిగి ఎమ్మెల్యే మాట్లాడుతూ... రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో. గండీడ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి, గండీడ్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్ శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు



## ఆడపడుచు వివాహానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయం

యశ్వ ఫౌండేషన్ తరపున పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేసిన పల్నాటి నరేష్ నేత ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామానికి చెందిన యాదగిరి కృష్ణ, కుమార్తె పెళ్లి ఈనెల 21న జరగనున్న సందర్భంగా.... యశ్వ ఫౌండేషన్ వ్యవస్థాపకులు... పల్నాటి నరేష్ నేత పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది యశ్వ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పల్నాటి నరేష్ నేత మాట్లాడుతూ.... గ్రామంలో... ఆడపిల్ల పుట్టినట్లయితే 5000 రూపాయలు... అలాగే.. పెళ్లికి. పదివేల రూపాయలు ఆర్థిక సహాయం యశ్వ ఫౌండేషన్ ద్వారా అందజేస్తామని పల్నాటి నరేష్ నేత తెలియజేశారు

## కరెంటుసరఫరాకు అంతరాయం

మహమ్మదాబాద్ మే 18 ప్రజా గొంతుక న్యూస్

మహబూబ్ నగర్ జిల్లామహమ్మదాబాద్: మండలంలోని దేశాయిపల్లి సబ్ స్టేషన్ పరిధికింద ఉన్న గ్రామాలలో కరెంటు సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏడి మద్దిలేటి, ఏఈ సత్యం ఆదివారం తెలిపారు 33 కెవి లైన్ పనులు జరుగుతున్నందున నేడు11నుండి 2 గంటల వరకు కరెంటు సరఫరా ఉండదని రైతులు ,గృహ వినియోగదారులు సహకరించాలని కోరారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించినమంత్రి పొంగులేటి.

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: బీసీ రిజర్వేషన్ అమలు,సివిల్ స్కోర్ సడలింపుపై మంత్రికి ధన్యవాదములు తెలిపిన పోశం



సూర్యాపేట జిల్లా/జన సందేశం మే 18సూర్యాపేట జిల్లా మోతే మండలంలోని గొల్లగూడెం గ్రామంలో ఆదివారం నూతన వధూవరులు కవిత - కార్తీక్ ల వివాహ వేడుకలో రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొని పట్టువస్త్రాలను బహుమతిగా అందజేసి, నిండు నూరేళ్లుఆయురారోగ్యాలతో, పిల్లాపాపలతో ఆనందంగా జీవించాలని అక్షింతలు వేసి ఆశీర్వదించారు వధువు తల్లీ తండ్రులు బత్తుల నాగేశ్వరావు, నాగమణి,వరుడు తల్లితండ్రులు పెరుగు రమేష్,సుజాతతో పాటుగా బంధుమిత్రులను పలకరిస్తూ పేరు పేరునా వారికీ అభివాదం తెలియజేశారు.సీఎం రేవంత్ రెడ్డికి,మంత్రి పొంగులేటికి ప్రత్యేకంగా ధన్యవాదములు తెలిపిన పోశం నాగార్జునఈ సందర్భంగా “జనసందేశం” డిజిటల్ మీడియా ఎండి, ఎడిటర్,పాలేరు నియోజకవర్గం తెలంగాణ బీసీ సంఘం అధ్యక్షులు పోశం నాగార్జున మంత్రి పొంగులేటితో ముచ్చటిస్తూ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ను ఆమోదించి కేంద్రానికి నివేదిక సమర్పించడం,రాజీవ్ యువ వికాసం పథకంలో సివిల్ స్కోర్ అంశాన్ని ఉపసంహరించడంతో బీసీలకు,నిరుద్యోగ యువతకు తగిన ప్రాదాన్యత లభిస్తుందని పేర్కొంటూ,రాష్ట్ర ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికి,మంత్రి పొంగులేటికి ప్రత్యేకంగా ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఏఎంసీ వైస్ చైర్మన్ కొండపర్తి సురేష్, మాజీ ఎంపీపీ జుకూరి గోపాలరావు, చెగోమ్మ గ్రామ మాజీ సర్పంచ్ రెడ్డిమల్ల రవణమ్మ వెంకన్న, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సుడిగాలి కిషన్ రావు, జొన్నలగడ్డ రవి, బొల్లెంపల్లి సుధాకర్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు నర్ర కోటయ్య,మొక్క వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ ను సందర్శించిన అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

ఆదివారం రోజున చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ ను జెసి అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి సందర్శించి, వరీ ధాన్యాన్ని పరిశీలించి వరి కొనుగోలు గురించి చైర్మన్ ఉబ్బు వెంకటయ్యను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకులు ఇంద్రసేనా రెడ్డి,సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి,ఎమ్మార్వో హరికృష్ణ, ఏడి నాగరాజు మరియు మార్కెట్ డైరెక్టర్లు పబ్బు శ్రీకాంత్ గౌడ్,భోయ వేంకట్ తదితరులు పాల్గొన్నారు.



## వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం సమావేశం

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం నందు మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య అధ్యక్షతన నూతన పాలకవర్గ సాధారణ సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో చౌటుప్పల్ మార్కెట్ అభివృద్ధిలో భాగంగా నూతన మార్కెట్ కార్యాలయ భవనము,రైతుల అవసరాల కొరకు 40,000 వేల లీటర్ల వాటర్ ట్యాంక్,సిసి రోడ్డు,మార్కెట్ యాడ్ నందు పత్తి కొనుగోలు కేంద్రం మరియు రైతుల శ్రేయస్సు కోసం చౌటుప్పల్ నందు రైతు బజార్ ఏర్పాటు చేయాలని కమిటీ ఏకగ్రీవంగా తీర్మానించి ఆమోదించారు.ఈ యొక్క కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనా రెడ్డి పిఎసిఎస్ చైర్మన్ రఘుమా రెడ్డి వెలిమినేడు,మండల వ్యవసాయ అధికారి నాగరాజు,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బోయ వెంకట్, కరంబోతు శంకర్ నాయక్,ఢిల్లీ చంద్రకళ,చప్పిడి సంజీవరెడ్డి, కాటేపల్లి నవీన్ గౌడ్,మహ్మద్ గౌస్ ఖాన్,చీమల వెంకటరెడ్డి, పబ్బు శ్రీకాంత్ గౌడ్,వెంకటేష్ గౌడ్, విజయ్ కుమార్,గజ్జల కృష్ణమూర్తి,మార్కెట్ కమిటీ కార్యదర్శి రవీందర్ రెడ్డి మరియు సిబ్బంది పాల్గొనడం జరిగింది.





## 28నతెలంగాణ ఉద్యమకారులకు ఘన సన్మానం...

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం

ఓదెల మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,, ఈనెల 28న బుధవారం రోజున పెద్దపల్లి జిల్లా కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారులకు ఘనంగా సన్మానం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని ఈ సందర్భంగా జిల్లాలో ఉన్న ప్రతి తెలంగాణ ఉద్యమ నాయకులు , నాయకురాలు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారుఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి రాష్ట్ర మంత్రివర్యులు దూదిళ్ళ శ్రీధర్ బాబు , పెద్దపెల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణా రామగుండం శాసనసభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ ,ధర్మపురి శాసనసభ్యులు లక్ష్మణ్ కుమార్ , చెన్నూరు శాసనసభ్యులు వివేక్ వెంకటస్వామి ,పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ గార్లు మరియు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ తదితర ప్రముఖులు హాజరవుతారని కావున జిల్లాలో ఉన్న ఉద్యమకారులు భారీగా తరలి వచ్చి తమ ఐక్యతను తెలియజేయమని కోరారు జూన్ 2న తెలంగాణ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీపి కబురు చెప్పాలని కోరారు ఈ కార్యక్రమంలో ఉద్యమ నాయకులు ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి , చర్లపల్లి సురేష్ గౌడ్ , పలకల నరసింహా రెడ్డి , నూతి శంకర్ ,కందుల అశోక్ ,పబ్బ తిరుపతి గౌడ్ , వేల్పుల కుమార్ , బూరుగుపల్లి పుల్లారెడ్డి , లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీ చాటుకున్న ఆర్టీసీ కండక్టర్

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



మధిర డిపో బస్సు నెం ఏ పి ఎక్స్ప్రెస్ బస్సు మధిర నుండి ఖమ్మం కు వెళ్తుండగా ఒక ప్రయాణికుడు పేరు ఎస్ కె.సుభాని వయస్సు 26 సంవత్సరాలు ఊరు మధిర.మధిర నుండి ఖమ్మం కు ప్రయాణం చేస్తూ తన యొక్క బ్యాగ్ ను తను కూర్చున్న సీట్ లో మర్చిపోయి బస్సు ను ఇల్లందు %ఴ% రోడ్ లో దిగి వెళ్ళినారు.బస్సు బస్టాండ్ కి వెళ్ళిన తర్వాత బస్సు లో బ్యాగ్ ఉండడం గమనించిన ఆ బస్సు కండక్టర్ అయినా ఇ స్వాతి మరియు డ్రైవర్ టీ ఎస్ రావు బ్యాగ్ ను చెక్ చేయగా అందులో 20.000/- నగదు వున్నది బ్యాగ్ లో మొబైల్ నెంబర్ ద్వారా వెంటనే సదరు ప్రయాణికుడి కి సమాచారం ఇవ్వగ సదరు ప్రయాణికుడు ఇల్లందు %ఴ% రోడ్ కి వచ్చి బ్యాగ్ ను తీసుకోవడం జరిగింది. ప్రయాణికుల సమక్షంలో లో ప్రయాణికుడికి తన యొక్క బ్యాగ్ ను అందజేయడం జరిగింది. పోయిన బ్యాగ్ ని తిరిగి అందజేసినందుకు కండక్టర్ డ్రైవర్ గారికి మరియు డిపో మేనేజర్ కి ఈ సందర్భంగా సదరు ప్రయాణికుడు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

# ఘనంగా లిమ్స్ హాస్పిటల్ 7వ వార్షికోత్సవం

"ప్రజల ఆరోగ్యమే మా ధ్యేయం %-% సేవలే మా సైన్యం" అంటున్న డాక్టర్ రామ్‌రాజ్
ఉచిత వైద్య శిబిరాలు నాణ్యమైన వైద్యసేవలు అందించే లక్ష్యంతో ముందుకు సాగుతున్న లిమ్స్

శంషాబాద్, మే 18:ప్రజా గొంతుక




శంషాబాద్‌లోని ప్రముఖ హాస్పిటల్‌లలో ఒకటైన లిమ్స్ హాస్పిటల్ 7వ వార్షికోత్సవాన్ని ఘనంగా జరుపుకుంది. ఈ కార్యక్రమాన్ని మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రామ్‌రాజ్ ఆధ్వర్యంలో ఎంతో ఉత్సాహంగా నిర్వహించారు. హాస్పిటల్ ప్రాంగణంలో వైద్య సిబ్బంది, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ రామ్‌రాజ్ మాట్లాడుతూ"మా హాస్పిటల్ ప్రారంభమైన నాటి నుండి ప్రజల ఆరోగ్యమే మేం ముందు ఉంచాం. అధునాతన సాంకేతికతతో, అనుభవజ్ఞులైన వైద్యుల సహాయంతో ప్రజలకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్యసేవలు అందించడమే మా లక్ష్యం. ఇప్పటివరకు వేలాది మంది రోగులకు ఉచితంగా వైద్య సలహాలు, పరీక్షలు, మందులు అందించాం."ఇబ్రాహీంపట్నం, కొత్తూరు, శంషాబాద్, తొండుపల్లి ప్రాంతాల్లో లిమ్స్ హాస్పిటల్ బ్రాంచ్‌లు నడుస్తున్నాయని తెలిపారు. ప్రతి నెలా ఉచిత మెగా వైద్య శిబిరాలు నిర్వహించబడుతున్నాయని, ఈ శిబిరాల్లో హృద్రోగ, మహిళా, పిల్లల, మూత్రపిండాలు, చర్మ వ్యాధులు, కంటి సమస్యల వంటి అనేక విభాగాల్లో సేవలు అందిస్తున్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు:డాక్టర్లు %-% సంతోష్, విశ్వనాథ్, నరేష్, గోవర్ధన్, శ్వేతా, స్మిత, నిషిత్, ప్రవీణ్, శంకర్ రెడ్డి, సుధీర్ రెడ్డి, రవి, కిరణ్, ప్రత్యూష, శ్యామ్ సుందర్, అనిల్ ప్రసన్న, అనురాధ, విజలక్ష్మి, శృతి, గాయత్రీ, సోఫియా, నెక్టర్ తదితరులు.పలువురు ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, హాస్పిటల్ సిబ్బంది కూడా పాల్గొన్నారు.వైద్య సేవల పట్ల నిబద్ధత, సేవా దృక్పథం లిమ్స్ హాస్పిటల్‌కు ప్రత్యేక గుర్తింపును తెచ్చిందని వక్తలు అభిప్రాయపడ్డారు. హాస్పిటల్ నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం పెద్ద ఎత్తున ప్రజల ఆదరణ పొందింది.



# మల్యాలలో గాయత్రి బ్యాంక్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే

ప్రజా గొంతుక/మల్యాల

మల్యాల మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన గాయత్రి కో - ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు ను ఆదివారం ప్రారంభించిన చొప్పదండి నియోజకవర్గ శాసనసభ్యులు మేడిపల్లి సత్యం. అనంతరం ఆయన మండల కేంద్రంలో మహాలక్ష్మి టింబర్ షాపును ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ ముత్యాల రామలింగారెడ్డి ,మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్ ,దారం మాదిరెడ్డి ,మాజీ సర్పంచ్ మిట్టపల్లి సుదర్శన్, మాజీ జెడ్పీటీసి రామ్మోహన్రావు ,జిల్లా అధ్యక్షులుశంకర్ గౌడ్ ,మండల యువజన అధ్యక్షులు శనిగరపు తిరుపతి, మండల యువజన ఉపాధ్యక్షులు నాగులపేట సంజీవ్, మ్యాక లక్ష్మణ్ ,కంచర్ల లక్ష్మణాచారి, గుర్రం వెంకన్న ,నరసింహారెడ్డి ,సంత ప్రకాష్ రెడ్డి, నేరెళ్ల సతీష్ రెడ్డి ,తాటిపాముల జగదీశ్వర్, శ్రీనివాస్, బట్టు విజయ్ ,కోరేపు వెంకటేష్ ,కటుకూరి ప్రశాంత్, కోలాకాని మారుతి, కనకట్ల జలంధర్, ముదాం మల్లేశం, మిలిటరీ శీను, నక్క అనిల్, గడి అనిల్, కటకం వినయ్, ఎండి మామ్, ప్రసాద్, బివి రమణ, బండి రవి, నల్లపు మల్లేశం,జాఫర్ తదితరులు పాల్గొన్నారు.



# గోపా సభ్యత్వ నమోదు ను విస్తృతం చేయాలి

గోపా రాష్ట్ర ఉపాధ్యక్షులు చీకూరి సత్యం గౌడ్
ప్రజా గొంతుక న్యూస్,(మే18) సూర్యాపేట:

గౌడ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ సభ్యత్వ నమోదు విస్తృతంగా చేయాలని గోపా రాష్ట్ర ఉపాధ్యక్షులు చీకూరి సత్యం గౌడ్ అన్నారు. ఆదివారం జిల్లా కమిటీ సమావేశం గౌడ అఫీషియల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బూర రాములు గౌడ్ అధ్యక్షతన సాయి గౌతమి జూనియర్ కళాశాల లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘం బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. త్వరలో నియోజకవర్గాల వారీగా కమిటీలు వేయాలని జిల్లా కమిటీకి సూచించారు. ఈ సమావేశంలో జిల్లా గౌరవ అధ్యక్షులు నాతి సవీందర్, ,జిల్లా ప్రధాన కార్యదర్శి యరగాని లక్ష్మయ్య, ఉపాధ్యక్షులు నామాల గురుమూర్తి,, కోశాధికారి ఐతబోయిన రాంబాబు, జాయింట్ సెక్రటరీలు రాపర్తి మహేష్ కుమార్,భూపతి నారాయణ, అంతటి వెంకన్న, దొరేపల్లి రమేష్, ఈసీ సభ్యులు కొత్త పుల్లయ్య, బూర సుధాకర్,, భూపతి వెంకటయ్య, ఉయ్యాల సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# బోనకల్ స్టడీ సర్కిల్లో పాఠం బోధిస్తున్న బండారు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు







బోనకల్ మండల కేంద్రంలోని సిపిఎం ఆఫీసు నందు ఆదివారం స్టడీ సర్కిల్ కన్వీనర్ తెల్లాకుల శ్రీనివాసరావు అధ్యక్షతన స్టడీ సర్కిల్ నిర్వహించడం జరిగింది. ఈ స్టడీ సర్కిల్ లో పుచ్చలపల్లి సుందరయ్య గారి 40వ వర్ధంతి సందర్భంగా సుందరయ్య జీవిత చరిత్ర-పార్టీ విశిష్టత అనే పాఠాన్ని ఖమ్మం జిల్లా రాజకీయ విద్యా విభాగం కన్వీనర్ బండారు రమేష్ బోధించారు సుందరయ్య జీవితం ఒక్క కమ్యూనిస్టులు కే కాకుండా అన్ని రంగాల ప్రజలకు ఆదర్శమని ఆయన సమాజంలోని కుల వివక్షత అంటరానితనం చూసి చలించిపోయారని అసమానతలు లేని అంతరాలు లేని సమాజం కోసం ఆయన విశేష కృషి చేశారని ఆయన జీవితం అనేక త్యాగాలతో నిర్మితమైనదని పిల్లలు పుడితే ఉద్యమానికి దేశానికి సేవ చేయలేనని పిల్లలు పుట్టకుండా కుటుంబ నియంత్రణ చేయించుకున్నారని ఆయన పేరును కూడా సామాన్యునిగా సుందరయ్య అని మార్చుకున్నారని, ఆయన అత్యంత నిరాడంబర జీవితం గడిపారని అందుకు ఉదాహరణ అసెంబ్లీకి సైకిల్ పై వెళ్లేవారని నేటి తరానికి ఆయన జీవితం ఎంతో ఆదర్శమని బండారు రమేష్ బోధించారు. ఈ వారానికి స్టడీ సర్కిల్ 25 వారాలు పూర్తి చేసుకున్న సిల్వర్ జూబ్లీ సందర్భంగాఈ 25 వారాలలో ఎక్కువ స్టడీ సర్కిల్ క్లాసులకి హాజరైన బూర్గుల అప్పాచారి నీ స్టడీ సర్కిల్ కమిటీ అభినందించింది. ఈ సందర్భంగా ఆయనకు సుందరయ్య చిత్రపటాన్ని సుందరయ్య రచనల సంకలనం అనే పుస్తకాన్ని బండారు రమేష్ చేతుల మీదుగా అప్పాచారి కి అందజేయడం జరిగింది.ఈ క్లాసులకి పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు, బోనకల్ మండల కమిటీ సభ్యులు బంధం శ్రీనివాసరావు గుగులోతు నరేష్ దొండపాటి సత్యనారాయణ తుళ్లూరి రమేష్, జొన్నలగడ్డ సునీత నిమ్మల రామారావు, సీనియర్ జర్నలిస్ట్ తేన వెంకటేశ్వర్లు సిఐటియు మండల కన్వీనర్ బోయినపల్లి వీరబాబు మహిళ సంగం నాయకులు బంధం వెంకటరాజ్యం ఉప్పర నవ్య పార్టీ శాఖ కార్యదర్శులు ఉప్పర శ్రీను కుక్కల కోటేశ్వరరావు కొంగర భూషయ్య, పార్టీ సీనియర్ రావుల వెంకటేశ్వర్లునాయకులు చలమల హరికిషన్ రావు బొప్పాల రమేష్ గద్ద రామారావు కొండేటి అప్పారావు శాఖ సభ్యులు రచ్చ మధు చేపూరి వెంకటేశ్వర్లు కొమ్మినేని పురుషోత్తం కొమ్మినేని సీతారాములు రావుల వెంకటేశ్వర్లు గంగదేవ నరసింహారావు గద్దల సుంద్రావు, కే జయరాజు ఆర్ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో మరో గౌరవ డాక్టరేట్ అందుకున్న కవి,పాత్రికేయుడు డాక్టర్ మోటూరి నారాయణరావు

**శేరిలింగంపల్లి ప్రతినిధి, మే 18 (ప్రజాగొంతుక) :**





దేశ రాజధాని న్యూఢిల్లీ కళామంచ్ ఆడిటోరియంలో పాత్రికేయుడు , కవి, రచయిత డాక్టర్ మోటూరి నారాయణరావు గౌరవ డాక్టరేట్ ను అందుకున్నారు. డాక్టర్ చిన్నారావు వెల్ఫేర్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ దోమన చిన్నారావు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జాతీయ అవార్డులు 2025, గౌరవ డాక్టరేట్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఇందులో భాగంగా సాహితీ, సామాజిక సేవలు అందిస్తున్న మోటూరి నారాయణ రావు కు గౌరవ డాక్టరేట్ ను సెంట్రల్ జిఎస్టి చీఫ్ కమిషనర్ ఎస్ కే రహ్మాన్ (ఐ.ఆర్.ఎస్), నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ చైర్మన్, ట్యాగ్ లైన్ కింగ్ డాక్టర్ ఆలపాటి లక్ష్మీనారాయణ, విశాఖపట్నం మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ, ఇన్కమ్ టాక్స్ డిపార్ట్మెంట్ న్యూఢిల్లీ డి నాగేశ్వరరావు, సుప్రీంకోర్టు న్యాయవాది, డాక్టర్ వి. శ్రీనివాసరావు ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ దోమన చిన్నారావు చేతుల మీదుగా గౌరవ డాక్టరేట్ స్వీకారోత్సవం జరిగింది. తెలుగు వెలుగు సాహిత్య వేదిక జాతీయ ప్రధాన కార్యదర్శిగా, శేరిలింగంపల్లి రచయితల సంఘం అధ్యక్షుడిగా, సర్వజన సాహితీ సామాజిక సేవా సంస్థ జాతీయ ప్రధాన కార్యదర్శిగా సాహిత్య సేవలందించటంతో పాటు ఎస్ వీ ఫౌండేషన్ చైర్మన్ గా డాక్టర్ మోటూరి నారాయణరావు సమాజంలో పలు సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా పటాన్ చెరు నియోజకవర్గంలో దాదాపు ఎనిమిది రాష్ట్రాల నుంచి సహస్ర కవులను ఒకచోట సమావేశపరచి తెలుగు బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సాధించటంతో పాటు వందమంది కవులతో వంద అంశాలతో వెలువరించిన శత కవన కృతులు, మరో 58 సంకలనాలను ప్రచురించిన డాక్టర్ మోటూరి నారాయణరావు సాహిత్య సేవలకు, అదే విధంగా సామాజిక సేవలకు గాను సన్ రైజ్ యూనివర్సిటీ నుంచి గౌరవ డాక్టరేట్ ను అందించారు. ఈ సందర్భంగా సెంట్రల్ జిఎస్టి చీఫ్ కమిషనర్ ఎస్ కే రహ్మాన్ (ఐ.ఆర్.ఎస్), నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ చైర్మన్, ట్యాగ్ లైన్ కింగ్ డాక్టర్ ఆలపాటి లక్ష్మీనారాయణ, విశాఖపట్నం మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ, ఇన్కమ్ టాక్స్ డిపార్ట్మెంట్ న్యూఢిల్లీ డి నాగేశ్వరరావు, సుప్రీంకోర్టు న్యాయవాది,డాక్టర్ వి. శ్రీనివాసరావు ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ దోమన చిన్నారావు మాట్లాడుతూ.. సామాజిక, సాహిత్య సేవలను జాతీయంగా పేద ప్రజలకు అందిస్తున్న సాహితీ వేత్తలు, సామాజిక వేత్తలను గుర్తించి మట్టిలో మాణిక్యాలను వెలికి తీయాలనే ఉద్దేశంతోనూ, వారందరూ ప్రపంచ ఖ్యాతి పొందాలని, ప్రతీఒక్కరూ గుర్తించాలని అలాంటి మంచి ఉద్దేశం ఉన్నవారికి సమాజంలో మంచి గుర్తింపు ఇవ్వాలనే ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలు దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల నుండి వచ్చిన వారికి ప్రధానం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ యూనివర్సిటీ నుండి 30 మందికి గౌరవ డాక్టరేట్లు 20 మందికి జాతీయ అవార్డులను ముఖ్య అతిథులు చేతుల మీదుగా ప్రధానం చేయడం జరిగిందన్నారు . ఈ సందర్భంగా గౌరవ డాక్టరేట్ పొందిన డాక్టర్ మోటూరి నారాయణరావు మాట్లాడుతూ.. సమాజ హితమే సాహిత్య అభిమతం కావాలనే ఉద్దేశంతో తెలుగు వెలుగు సాహిత్య వేదిక ద్వారా జాతీయ స్థాయిలో ఎందరో ఔత్సాహిక రచయితలను ప్రోత్సహించటం జరుగుతుందన్నారు. తానా సమన్వయకర్త చిగురుమళ్ల శ్రీనివాస్ నేతృత్వంలో తెలుగు భాషాభివృద్ధి కోసం, మన సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షణ కోసం జరుగుతున్న అమ్మ,నాన్న, గురువు శతకార్చన కార్యక్రమం, వందే విశ్వ మాతరం పేరుతో వంద దేశాల తెలుగు సాహిత్య యాత్రలో భాగంగా భారత దేశ ప్రతినిధిగా పనిచేస్తుండటం, అదే విధంగా ఒక వైపు సాహిత్య సమావేశాలు, మరోవైపు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ తనదైన శైలిలో ముందుకు సాగుతున్న డాక్టర్ మోటూరి నారాయణరావు కు మరో డాక్టరేట్ వరించటంపై పలువురు నాయకులు, సాహితీ వేత్తలు, పాత్రికేయ మిత్రులు హర్షం వ్యక్తం చేశారు.

# రైతులకు అండగా జిల్లా యంత్రాంగం.
# జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ

జోగులాంబ గద్వాల్ న్యూస్ ప్రతినిధి /ప్రజా గొంతుక జిల్లా యంత్రాంగం రైతులకు అండగా ఉంటుందని, ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా ఆదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.



రైతుల సంక్షేమమే పరమావధిగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ధాన్యం కొనుగోళ్లపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. యాసంగి 2024-25 కాలానికి సంబంధించి జిల్లాలో ఇప్పటి వరకు 59 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించడం జరిగిందని, గత రబీ సీజన్ తో పోలిస్తే ఈసారి ధాన్యం సేకరణ 2,500 టైమ్స్ దిగుబడి పెరిగిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ నిత్యం అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తూ, ధాన్యం సేకరణ, తరలింపును సమర్థవంతంగా నిర్వహించడానికి చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. అకాల వర్షం వల్ల ధాన్యం తడిసినప్పటికిని రైతులు అధైర్య పడవద్దని, చివరి గింజ కొనేంత వరకు కొనుగోలు ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో డిప్యూటీ తహశీల్దార్లు, ఏ పీ ఎం లు అప్రమత్తంగా ఉన్నారని, కర్ణాటక సరిహద్దులలో గల కేటి దొడ్డి, మైలార్ గడ్డ, నందిన్నె గ్రామాల వద్ద గల కొనుగోలు కేంద్రాలలో ఉన్న ప్రతి ధాన్యం కుప్పను క్షుణ్ణంగా పరిశీలించిన పిదపనే కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. కర్ణాటక సరిహద్దుల గుండా జిల్లాలో అక్రమంగా ధాన్యం ప్రవేశించకుండా పటిష్ట నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.



# బొడ్రాయి ఉత్సవంలో
# పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిది, మే 18 (ప్రజాగొంతుక) :

హఫీజ్పెట్ డివిజన్ పరిధిలోని మదీనాగూడా లో జరిగిన శ్రీ నాభిశీల (బొడ్రాయి) ప్రాతిష్టాపన మహోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే గాంధీ , సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి బాలింగ్ గౌతమ్ గౌడ్, దాత్రి నాథ్ గౌడ్ లతో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ.. కులమతాలకు అతీతంగా సోదరభావంతో ప్రతి ఒక్కరూ ఈ ఉత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రఘునాథ్ రెడ్డి, బాలింగ్ గౌతమ్ గౌడ్, దాత్రి నాథ్ గౌడ్, యాదగిరి, జనార్దన్, మల్లేష్, మల్లేష్ యాదవ్, కృష్ణ, నరేందర్ బల్లా మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు
# అందజేసిన జగదీశ్వర్ గౌడ్

శేరిలింగంపల్లి ప్రతినిధి మే, 18 (ప్రజాగొంతుక) :



శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో అనారోగ్యం కారణంగా నలుగురు హాస్పిటల్ లో చికిత్స పొందిన అనంతరం శేరిలింగపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ కార్యాలయాన్ని సంప్రదించగా ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేయించి, ఆదివారం వారికి మంజూరు అయిన రూ.2,25,000/- ల చెక్కును నియోజకవర్గ నాయకులతో కలిసి భాదితులకు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి.జగదీశ్వర్ గౌడ్ అందచేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం నాయకులు ముకన్న, వెంకన్న, కిరణ్, ప్రసాద్, విఘ్నేష్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆళ్లపాడు గ్రామ కాంగ్రెస్ పార్టీ
# నూతన కమిటీ ఎన్నిక

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుఆళ్లపాడు గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా బుంగా రాములు ఎన్నికఉపాధ్యక్షులుగా మరీదు వీరబాబుపాల్గొన్న మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు ఆత్మా కమిటీ చైర్మన్ కర్నాటి రామ కోటేశ్వరరావు ఆత్మా కమిటీ డైరెక్టర్ కందుల పాపారావుఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ పీసీసీ ఆదేశాలమేరకు ముమ్మరంగా కొనసాగుతున్న కాంగ్రెస్ పార్టీ గ్రామ నూతన కమిటీల నియామకాలుఆళ్ళపాడు గ్రామ కాంగ్రెస్ నూతన అధ్యక్షుడిగా బుంగా రాములు ఉపాధ్యక్షులుగా మరీదు వీరబాబు ఎన్నికయ్యారు మండల మండల అధ్యక్షులు గాలి దుర్గారావు ఆత్మా కమిటీ చైర్మన్ కర్ణాటి రామ కోటేశ్వరరావు డైరక్టర్ కందుల పాపారావు ఆధ్వర్యంలో నూతన గ్రామ కమిటీల నియామకం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు ఉన్నారు.



# మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వంశాంతిచర్చలు జరపాలి

సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నేత ఎం గిరి.... ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



పహల్గంలో జరిగిన హత్యలపై సమగ్ర విచారణ జరిపించాలి దాడికి పాల్పడ్డ వారిని కఠినంగా శిక్షించాలి ఈనెల 18 నుండి 24 వరకు జరిగే నిరసన,కార్యక్రమాలు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కాశ్మీర్ లోయలో పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని జరిగిన ఉగ్రవాద దాడిని ఖండిస్తున్నాం భద్రతా లోపాలతో సహా సంఘటనకు సంబంధించిన రకరకాల ప్రశ్నలకు సమాధానం ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ బలంగాముందుకు వచ్చింది పహల్గామ్ హత్యలపై సమగ్రమైన దర్యాప్తును చేపట్టి నిందితులను చట్టం ముందుకు తీసుకురావాలనే డిమాండ్ ను పక్కదారి పట్టించడం కోసం ప్రభుత్వం ప్రయత్నించింది. అనేక మంది ఉగ్రవాదుల ఇళ్లను బుల్డోజ్ చేసినప్పటికీ అసలు ఉగ్రవాదులు అనేవాళ్ళు ఒక దగ్గర ఇల్లు కట్టుకొని ఉంటారా అనే అనుమానం ఎవరికైనా వస్తది దాడికి పాల్పడ్డ ఉగ్రవాదులను ఇంతవరకు ఒక్కరిని కూడా అరెస్టు చేయలేదు.కాల్పుల విరమణ ఒప్పందం జరిగిన తీరు సామ్రాజ్యవాద శక్తుల పాత్ర విదేశీ శక్తులు అమెరికా పాత్ర అనేక విషయాలపై మోడీ ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలి ఆపరేషన్ సింధూరకు సంబంధించిన వాస్తవాలను బహిర్గత పరచాలి ఈనిరసన కార్యక్రమంలోఅన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

# నామినేట్ పదవుల్లో యాదవులకు తీవ్ర అన్యాయం

యూత్ రాష్ట్ర నాయకుడు పెగడ రమేష్ ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం



పెద్దపల్లి జిల్లా రాష్ట్రంలో 16 శాతం జనాభా ఉన్న యాదవుల సంక్షేమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం గాలికి వదిలేసిందని జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు రాములు ఆరోపించారు. పెద్దపల్లి జిల్లాలో పర్యటించిన ఆయన పర్యటించారు.ముందుగా యాదవ యూత్ రాష్ట్ర నాయకుడు పెగడ రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికి పూలమాలలు శాలువాలతో సత్కరించారు. ఈదురుగాలులతో కురిసిన వర్షానికి కరెంటు తీగలు తెగిపడి 25 గొర్రెలు చనిపోయి ఆర్థికంగా నష్టపోయిన ఓదెల మండలం మడక గ్రామానికి చెందిన వేల్పుల రాజ కొమురయ్యకు 10 వేల పరిహారాన్ని అందజేశారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ,, ఆరు గ్యారెంటీ లతా అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో యాదవులకు ఇచ్చిన హామీలను విస్మరించారని ఆరోపించారు. ఏడాది గడుపుతున్న యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేయలేదని తెలిపారు. అలాగే నామినేట్ పదవుల్లో యాదవులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఇతర కార్పొరేషన్ పదవుల కేటాయింపులో యాదవులను పట్టించుకోవడంలేదని తెలిపారు. యాదవులను పట్టించుకోకపోతే త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని తెల్చి చెప్పారు. వెంటనే యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేసి 5 వేల కోట్ల నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు.

# పార్టీ పటిష్టపరిచేందుకుకృషి చేయాలి

సూరంశెట్టి కిషోర్... ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు







కాంగ్రెస్ పార్టీ సంస్థ గత ఎన్నికల నిర్మాణంలో భాగంగా తెలంగాణ పిసిసి పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు ఆర్థిక విద్యుత్ మరియు ప్రణాళికా శాఖ మాత్యులు మాన్యశ్రీ మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలతో మధిర మండల పరిధిలోని డి క్లస్టర్ లో దెందుకూరు ఖమ్మంపాడు చిలుకూరు గ్రామాల్లో నూతన గ్రామ శాఖ అధ్యక్షులను ఎన్నుకునేందుకు సమావేశం నిర్వహించడం జరిగింది.అట్టి సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికయ్యే అధ్యక్షులు అందరూ పార్టీని పటిష్టపరుస్తూ పార్టీ అభ్యున్నతికి కృషి చేయాలని సూచించారు కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జిలు నిడమానూరు వంశీకృష్ణ చిలువేరు బుచ్చి రామయ్య సీనియర్ కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామారావు దెందుకూరు సొసైటీ అధ్యక్షులు కోట వెంకటకృష్ణ ఖమ్మంపాడు మాజీ సర్పంచ్ మొవ్వా వెంకయ్య బాబు చిలుకూరు మాజీ సర్పంచ్ నిడమానూరు సంధ్య గ్రామ శాఖ అధ్యక్షులు ఊట్ల రాంబాబు రావిరాల సత్యనారాయణ ఐతం ప్రసాద్, పగిడిపల్లి డేవిడ్ నన్నేబోయిన గంగరాజు అద్దంకి ప్రసాద్ తుమ్మల శ్రీను గ్రామ పెద్దలు జానపాటి శ్రీనివాసరావు, జడ రాంబాబు ఇమ్మడి సాంబయ్య బండారు మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీనియర్ జర్నలిస్ట్ దంపతుల వివాహదినోత్సవ వేడుకలు





ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ రెడ్డబోయిన హరి కుమార్, నాగరాణి దంపతుల వివాహ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బచ్చన్నపేట మండల ప్రముఖ జర్నలిస్టులు వారిని శాలువలతో సన్మానించి, కేక్ కట్ చేపించి, వివాహ దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు ఇంకా ఎన్నెన్నో ఇలాంటి వేడుకలు జరుపుకోవాలని ఆ దేవుడి కృప వారికి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు మురళి, బిక్షపతి, తిరుమల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, స్వామి, సాయిబాబా, మధు కృష్ణ ,లాయర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన జంగిటి విద్యనాథ్

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం చిన్న రామన్ చర్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శ్రీ “ఎడమల రాంరెడ్డి “ తనయుడు “ఎడమల శ్రీకాంత్ రెడ్డి “ వివాహ వేడుకలు గజ్వేల్ లోని ఓ ప్రముఖ ఫంక్షన్ హాల్ లో జరుగగా బచ్చన్నపేట మండలం నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు వివాహ వేడుకలకు తరలి వెళ్లి నూతన వధూ వరులను అక్షింతలు వేసి ఆశీర్వధించారు.ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు సామాజిక సేవా కార్యకర్త అయిన జంగిటి విద్యానాథ్, బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులుకళ్లెం రమేష్, చిన్నరామన్ చర్ల గ్రామ మాజీ సర్పంచ్ పిన్నింటి బాపురెడ్డి ,కంత్రి మల్లేష్, కంత్రి యాదగిరి, కంత్రి రవి, బుషి గంపల శ్రీను, బెజుగాం మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# పేదింటి పెళ్లికి పెద్దన్నలా ఆర్థిక సాయం

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామానికి చెందిన ఎలికట్ట పెంటయ్య లక్ష్మి గార్ల కూతురు చంద్రకళ  వినోద్ కుమార్ గార్ల వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించి పెళ్లి కానుకగా **5000**ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం అందించిన కోడూరుశివకుమార్ గౌడ్ ఆర్థిక సాయం అందించినందుకు గాను  శివకుమార్ గౌడు కు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు వివాహానికి హాజరైన వారిలో కలకుంట్ల స్వామి తాటికొండ రామాంజనేయులు చెవిటి సోమయ్య ఉప్పరి రఘుపతి చెవుల నరసయ్య మాతయ్య బాపు తదితరులు పాల్గొన్నారు

# మల్యాల మండల కురుమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక .

ప్రజా గొంతుక/మల్యాల



మల్యాల మండల కురుమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకోన్నారు. సందర్భంగా మండల కురుమ సంఘం అధ్యక్షులు గా భైరి భీరయ్య, ఉపాధ్యక్షులు గుంటి విజయ్ ప్రధానకార్యదర్శి ఏనుగుల రాజు,కోశాధికారి కెంద హనుమాన్, సంయుక్త కార్యదర్శి,ఎలుకపెల్లి గంగమల్లు సలహాదారులుగా శేవల్ల బీరయ్య, కడారి మల్లయ్య, కాడారి మల్లేశ్ లు ఎన్నికయ్యారు.ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ కురుమ కులస్తుల అభివృద్ధి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా అధ్యక్షులు బీరయ్య తెలిపారు. నూతనంగా ఎన్నికైన సభ్యులను పలువురు అభినందించారు.